# ఆగస్టు 20న సార్వత్రిక సమ్మెలో పాల్గొనండి!

# 4.8.2008న .............. వద్ద జరుగు ప్రదర్శనలో పాల్గొనండి

## డిమాండ్స్

1. పెంచిన ధరలను తగ్గించాలి.
   అ) ప్రజాపంపిణీ వ్యవస్థను సార్వత్రీకరించాలి.
   ఆ) అత్యవసర సరుకుల వ్యాపారంలో ఫ్యూచర్స్/ఫార్వర్డ్ ట్రేడింగ్‌ను నిషేధించాలి.
   ఇ) పెట్రోలు, డీజిల్‌పై పన్నులు తగ్గించాలి.
   ఈ) బ్లాక్‌మార్కెటీర్లపై, అక్రమనిల్వదార్లపై కఠినచర్యలు తీసుకోవాలి.
2. కనీస వేతనాలు, పనిగంటలు, సాంఘిక సంక్షేమం తదితరాలకు సంబంధించిన కార్మికచట్టాలను సక్రమంగా అమలు జరపాలి. కాంట్రాక్టరీకరణ, ఔట్‌సోర్సింగ్ లను ఆపివేయాలి.
3. అసంఘటిత కార్మికులకు సమగ్రచట్టం తేవాలి. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫార్సులను ఈ చట్టంలో పొందుపరచాలి.
4. రైతుల రుణవిముక్తి పథకాన్ని ప్రైవేటు వడ్డీవ్యాపారుల నుండి తీసుకున్న రుణాలకు కూడా వర్తింపజేయాలి. జాతీయబ్యాంకులు రైతులకు స్వల్పవడ్డీకి రుణాలు ఇవ్వాలి.
5. ప్రభుత్వశాఖలలో, ప్రభుత్వరంగ సంస్థలలో రిక్రూట్‌మెంట్ పై నిషేధాన్ని ఎత్తివేయాలి.
6. ఉద్యోగుల సంఘాలతో చర్చించి 6వ వేతన సంఘం సిఫార్సులను సవరించాలి. ఉద్యోగులకు వ్యతిరేకంగా ఉన్న సిఫార్సులను తిరస్కరించాలి.
7. బిఎస్ఎన్ఎల్‌తో సహా ప్రభుత్వరంగ సంస్థలన్నింటిలో వేతన సవరణ త్వరగా జరగాలి. వేతన సవరణ చర్చలను ఎటువంటి షరతులూ లేకుండా వెంటనే ప్రారంభించాలి.
8. ప్రభుత్వరంగ సంస్థల డిజిన్వెస్టుమెంటు/ప్రైవేటీకరణ విధానాలను విరమించాలి. బిఎస్ఎన్ఎల్ డిజిన్వెస్టుమెంటు ప్రతిపాదనను విరమించాలి.

సోదరీ సోదరులారా!

1.1.2007 నుండి మనకు వేతన సవరణ అమలులోకి రావాలి. కానీ ఇందుకోసం చర్చలు ప్రారంభించేందుకు మేనేజిమెంటును ప్రభుత్వం అనుమతించలేదు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిలో ఇదే పరిస్థితి వున్నది. ఒకవంక వేతనాలు పెంచేందుకు నిరాకరిస్తూ మరోవంక ధరలు విపరీతంగా పెరిగేందుకు యుపిఏ ప్రభుత్వం సహకరించింది. ప్రజల సమస్యలు పట్టించుకోకుండా ప్రజా వ్యతిరేక అణు ఒప్పందం అమలుకు ప్రాధాన్యత నిచ్చింది. వామపక్షాలు వ్యతిరేకించినప్పటికి సమాజవాదీ పార్టీ ఫిరాయింపు వలన, అనైతిక పద్ధతుల వలన విశ్వాసపరీక్షలో నెగ్గింది. కానీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది.

వామపక్షాలపై ఇక ఆధారపడాల్సిన అవసరం లేనందున అమలుకు తాను అమలు చేయదల్చుకున్న సంస్కరణల అమలుకు యుపిఏ ప్రభుత్వం ముందుకు పోతున్నది. ప్రధాన ప్రతిపక్షంగా వున్న బిజెపి కూడా ఇందుకు సహకరిస్తుందని అనుకొంటున్నది. ప్రభుత్వరంగ సంస్థల (బిఎస్ఎన్ఎల్‌తో సహా) వాటాలు అమ్మేందుకు, పెన్షన్ ప్రైవేటీకరణ చట్టాన్ని పార్లమెంటులో ఆమోదింపజేసు కొనేందుకు, బ్యాంకులపై విదేశీ పెత్తనానికి వీలుగా చట్టాన్ని సవరించేందుకు పూనుకొంటున్నది. ఉద్యోగుల, కార్మికుల, ప్రజల ఇబ్బందులు మరింత పెంచే విధానాలు వేగంగా అమలుచేసే ప్రయత్నంలో వున్నది. స్వదేశీ, విదేశీ బడా పెట్టుబడిదారుల లాభాలు విపరీతంగా పెంచేందుకే ఇదంతా చేస్తున్నది.

ఈ విధానాలను త్రిప్పికొట్టకపోతే మన భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. కాబట్టి ఈ విధానాలను త్రిప్పికొట్టేందుకు, మన డిమాండ్స్ సాధించేందుకు ట్రేడ్ యూనియన్ల స్పాన్సరింగ్ కమిటీ మరియు కమిటీ ఆఫ్ పబ్లిక్ సెక్టర్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు ననుసరించి ఆగస్టు 20న జరిగే సార్వత్రిక సమ్మెలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులందరూ పాల్గొనాలని కోరుతున్నాము.

అభినందనలతో

**బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్**

**.................................... శాఖ**